వైఎస్ఆర్-అన్నమయ్య



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త



మంగళవారం 21 జనవరి 2025


# పొలంలో బయటపడ్డ దేవత విగ్రహాలు

### కోటకొండలో బయటపడిన దేవతా విగ్రహాలు.



**తంబళ్లపల్లె జనవరి 20 ప్రభాతవార్త :**
తంబళ్లపల్లె మండలం కోటకొండ పంచాయతీ పరిధిలో సోమవారం ఓ పొలంలో తవ్వుతుండగా రెండు దేవత విగ్రహాలు బయటపడ్డాయి. కోట కొండ పంచాయతీ ఏటిగడ్డ పల్లి సమీపంలోని కోటకొండ కు చెందిన రంగారావు, రామస్వామి కి చెందిన పొలాల్లో వ్యవసాయ పనుల లో భాగంగా తవ్వకాలు చేస్తుండగా రెండు రాతి విగ్రహాలు బయటపడ్డాయి. విషయం తెలుసుకున్న సమీప గ్రామాల ప్రజలు పెద్దద ఎత్తున తరలి వచ్చి ఆ విగ్రహాలను శుభ్రపరిచి పూజలు నిర్వహిస్తున్నారు. ఈ విగ్రహాలు బయటపడిన సమీప ప్రాంతంలో పురాతన ఆలయ ఆనవాళ్లు కానవస్తున్నట్లు స్థానిక ప్రజలు తెలిపారు. విగ్రహాల దొరికిన చోటే త్రవ్వకాలు చేపడితే పురాతన ఆలయానికి సంబంధించిన ఇంకా పలు వివరాలు తెలిసే అవకాశం ఉందని ప్రజలు చెప్తున్నారు.

# తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

**బద్వేలు, జనవరి 20, ప్రభాతవార్త**



పట్టణంలోని కోట వీధికి చెందిన శ్రీహరి కుమారుడు మోదుగుల లక్ష్మీ నరసింహ (3) సరస్వతి పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నాడు. ఈ మధ్యకాలంలో వరుస సెలవులు రావడంతో సోమవారం కూడా చిన్నారిని అతని తల్లి ఉదయం పాఠశాలలో విడిచిపెట్టి వెళ్ళింది. తిరిగి మధ్యాహ్నం అతనికి భోజనం పెట్టడానికి పాఠశాల నుంచి తీసుకెళ్లేందుకు రాగా అక్కడ బాబు కనిపించకపోవడంతో తల్లి, తండ్రులు కంగారుపడి చుట్టుపక్కల వెతికి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఫిర్యాదు అందుకున్న అర్బన్ సీఐ రాజగోపాల్ ఆదేశాల మేరకు ఎస్ఐ సత్యనారాయణ సిబ్బందితో కలిసి పాఠశాల పరిసర ప్రాంతాలతో పరిశీలించ గా పాఠశాలలోని ప్రధాన ఉపాధ్యాయిని గదిలో కుర్చీ కింద నిద్రపోతూ కనిపించాడు. బాబును కనుగొన్న పోలీసులు వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ మేరకు వారు పోలీసు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

### అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు... జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్





**కడప, జనవరి,20 : ప్రభాతవార్త**
ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సభభవన్‌లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారి నే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. తొలుత జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, పిజిఆర్ఎస్ నోడల్ అధికారి, జడ్పి సీఈవో ఓబులమ్మ పిజిఆర్ఎస్ దరకాస్తులపై ఆయా జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర్ నాయుడు, జడ్పి సీఈవో ఓబులమ్మ, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, జిల్లా వ్యవసాయశాఖాధికారి నాగేశ్వరరావు, ఎస్డీసి వెంకటపతి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు

### జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్



**కడప జనవరి,20, ప్రభాతవార్త**
జిల్లాలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో తేదీ 20.1.2025 నుండి 3.11.2025 వరకు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని రైతులు వినియోగించుకొని ప్రయోజనము పొందాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సభాభవనంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు గోడ పత్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ మాట్లాడుతూ జిల్లాలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో తేదీ 20.1.2025 నుండి 3.11.2025 వరకు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని రైతులు వినియోగించుకొని ప్రయోజనము పొందాలన్నారు. ఇందులో పశువైద్య చికిత్సలు, గర్భకోశ వ్యాధులకు చికిత్స, వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణకు మందుల పంపిణీ, పశువ్యాధి నిర్ధారణ పరీక్షలు, శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని రైతులు వినియోగించుకొని ప్రయోజనము పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ తోపాటు డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, పశుసంవర్ధక శాఖ జెడి శారదమ్మ, డిఆర్డిఏ పిడి ఆనంద్ నాయక్, సీఈవో ఓబులమ్మ, డిపివో స్వరాజ్యాలక్ష్మి, వయోజన విద్య డిడి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో అందరికి జీవితకాల అభ్యసనం యొక్క అవగాహన కలిగి ఉండాలి



**కడప జనవరి,20, ప్రభాతవార్త**
సమాజంలో అందరికి జీవిత కాల అభ్యసనం యొక్క అవగాహన కలిగి ఉండాలని ప్రయోజనం పొందాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సభాభవనంలో వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమం స్టిక్కర్ క్యాలెండర్, వాచకము, మార్గదర్శిని, అటెండెన్స్ రిజిస్టర్‌లను జిల్లా జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ మాట్లాడుతూ చిన్న తనంలో బడి చదువుకు నోచుకోని 15 ఏళ్ళు దాటిన వారికి చదవడం, రాయడం (క్రియాత్మక అక్షరాస్యత), ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యతలను నేర్పించి, వారు మెరుగైన జీవన ప్రమాణాలను సాధించేలా చేయడమే " ఉల్లాస్ " కార్యక్రమ ఉద్దేశ్యం అన్నారు. (1) ప్రాథమిక అక్షరాస్యత మరియు సంఖ్యా పరిజ్ఞానం (2) జీవన నైపుణ్యాలు (క్రిటికల్ లైఫ్ స్కిల్స్) (3) వృత్తి నైపుణ్యాలు (4) ప్రాథమిక విద్య (5) నిరంతర విద్య, 5 లక్ష్యాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ తోపాటు డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు,వయోజన విద్య డిడి ఎం. వెంకట సుబ్బారెడ్డి పశుసంవర్ధక శాఖ జెడి శారదమ్మ, డిఆర్డిఏ పిడి ఆనంద్ నాయక్, సీఈవో ఓబులమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధతతో ప్రజల సమస్యలను పరిష్కరించాలి



**రాయచోటి, జనవరి 20 ప్రభాతవార్త**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన సమస్యలను నిబద్ధతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ హాలు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టరుతోపాటు జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన్ రావు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అర్జీలోని అంశంపై దృష్టి పెట్టాలి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో అర్జీదారుల నుంచి అందిన సమస్యలను అశ్రద్ధ చేయరాదు. అత్యంత ప్రాధాన్యత, పారదర్శకతతో నాణ్యతగా సమస్యలను పరిష్కరించాలన్నారు. అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ పరిధిలోకి వెళ్లకుండా నిర్ణీత కాల వ్యవధిలోపు నాణ్యతగా పరిష్కరించాలి. పెండింగ్ దరఖాస్తులు రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కరించాలి. అలాగే రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను నాణ్యతగా పరిష్కరించాలని సూచించారు. అనంతరం అర్జీదారులనుండి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల వేదికకు అధికారులు హాజరు కావాల్సిందే :సబ్ కలెక్టర్ ఆదేశం



**రాజంపేట అర్బన్, జనవరి 20 ప్రభాతవార్త**
ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే పరిష్కార వేదికకు అన్ని శాఖల అధికారులు హాజరు కావాల్సిందని రాజంపేట వైఖోమ్ నైదియాదేవి ఆదేశించారు. ప్రజలు కూడా మండల స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలను అక్కడే పరిష్కరించుకోవాలని, అక్కడ పని జరగకపోతేనే రాజంపేటకు రావాలని కోరారు. సోమవారం వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వారితో మాట్లాడారు. కొందరు దివ్యాంగులు సమస్యల పరిష్కారం కోసం రావడంతో నేరుగా వారి వద్దకే సబ్ కలెక్టర్ వెళ్లి తెలుసుకున్నారు. వెంటనే సమస్య పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సోమవారం వచ్చే ఫిర్యాదులను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా సత్వరం పరిష్కరించాలని తాసిల్దార్లను ఆదేశించారు.

# మానవ శరీరంలో నేత్రాలది ముఖ్యమైన పాత్ర





**బద్వేలు ,జనవరి 20, ప్రభాతవార్త**
మానవ శరీరంలో కళ్ళది ముఖ్యమైన పాత్ర అని, పుష్పగిరి కంటి వైద్యశాల వైద్యులు సూర్యప్రకాష్ పేర్కొన్నారు. 36వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణంలోని రవాణా శాఖ కార్యాలయంలో సోమవారం 150 మంది డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవిఐ శేఖర్ రావు, మరియు ముఖ్య అతిథిగా హాజరైన ఆర్టీసీ డిఎం నిరంజన్‌లు మాట్లాడుతూ డ్రైవర్ల వాహనాలు నడిపే సమయంలో ఏకాగ్రతతో పాటు సరైన కంటి చూపు ఎంతో ముఖ్యమన్నారు. ప్రతి వాహనదారుడు వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తగా ఉండడంతో పాటు వారి కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకొని వాహనాలు నడపాలని సూచించారు. ముఖ్యంగా బస్సు తదితర భారీ వాహనాలు నడిపే డ్రైవర్లు ఎంతో జాగ్రత్తగా ఉండాలని ఏదైనా ప్రమాదం జరిగితే వారితో పాటు బస్సులో ప్రయాణించే సుమారు 60 మంది ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతారన్నారు. కావున ప్రతి ఒక్కరు ప్రతి డ్రైవర్ వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వెళ్లాలన్నారు. వాహనాలకు ఇంజన్ ఎంత ముఖ్యమో మనిషికి కంటి చూపు అంతే ముఖ్యమని తగిన కంటి చూపు లేకపోతే ఎన్నో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకొని ఈ వైద్య పరీక్షలు నిర్వహించి నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందుకోసం ఎక్కువగా ఆకుకూరలు, క్యారెట్ వంటివి తీసుకోవడంతోపాటు సంవత్సరానికి రెండుసార్లు కంటి వైద్యులను కలిసి నేత్ర పరీక్షలు చేయించుకోవాలని తదితర సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు డ్రైవర్లకు కంటి అద్దాలు, మందులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### వ్యవసాయ పనులకు వెళ్లి

# తిరిగి వస్తూ కాటికి

### ..కారు ట్రాక్టర్ డి ఒకరు మృతి ఒకరికి తీవ్ర గాయాలు..

**సంబేపల్లి జనవరి 20 ప్రభాతవార్త**
వ్యవసాయ పనులకు వెళ్లి తిరిగి వస్తూ ఉండగా కడప చిత్తూరు జాతీయ రహదారి గుట్టపల్లి రాగానే వారిని మృత్యువు కంబళించింది వివరాలలోకి వెళితే సంబేపల్లి మండలంలో సోమవారం దేవ పట్ల గ్రామం కట్టుగుట్టపల్లి కు చెందిన పి ఖాదరవల్లి 28 మృతిచెందగా వృత్తిని అన్న సాయిపిర్ కు తీవ్ర గాయాలయ్యాయి కలిరికి వ్యవసాయ పనులకు వెళ్లి పొలంపనులు ముగించుకొని తిరుగు ప్రయాణంలో గుట్టపల్లి సమీపంలో రాగానే కలకడ వైపు నుంచి వస్తున్న కారు ట్రాక్టర్ ను ఢీకొనడంతో ప్రమాదం చోటుచేసుకుంది ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలు అయినట్లుతెలిపారు మృతుడికి రెండు సంవత్సరాల బాబు కలడు ఈ విషయం తెలుసుకున్న సంబేపల్లి ఎస్సై భక్తవత్సలంసంఘటన స్థాయికి హుటాహుటిన తన సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లి 108 వాహనం ద్వారా రాయచోటి ఏరియా ఆసుపత్రికి తరలించారు అక్కడ వైద్యులు పరిశీలించి మెరుగైన వైద్యం కోసం సాయిపీరు ను తిరుపతికి తరలించడం జరిగింది కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు

### కడప జిల్లా ఎస్పీగా

# ఈజీ అశోక్ కుమార్

**కడప, జనవరి 20, ప్రభాతవార్త**
కడప జిల్లా నూతన ఎస్పీగా ఈజీ అశోక్‌కుమార్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా భారీగా ఐపిఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఆదేశలు ఇవ్వగా అందులో భాగంగా కడపకు అశోక్‌కుమార్‌ను నియమించారు. ఇక్కడ ఉన్న పూర్వపు ఎస్పీ హర్షన్‌వర్ధన్‌రాజును నవంబర్‌లో అధికారులు బదిలీ చేయడంతో అప్పటి నుండి ఇంచార్జి ఎస్పీగా అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు కొనసాగుతూ వచ్చారు.



# వాసవిమాల ధరించి అమ్మవారి కృపకు పాత్రులు కండి

**బద్వేలు అర్బన్, జనవరి 20 , ప్రభాతవార్త :**
ఆర్యవైశ్యుల కులదైవమైన శ్రీవాసవికన్యకా పరమేశ్వరి అమ్మవారి మాలధారణచేసి 41 రోజుల పాటు నియమనిష్టలతో ప్రతి రోజూ వాసవిమాత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసుకుంటూ పెనుకొండలో వెలసిన అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి ఆశీర్వాదం పొందాలని ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావు, సెక్రటరీ కొలిశెట్టి నాగరాజ, వాసవిక్లబ్ అధ్యక్షులు అనుమలశెట్టి సిద్దయ్య, వనితాక్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మితో పాటు పలువురు పేర్కొన్నారు. సోమవారం వాసవిమాత అమ్మవారి సన్నిధిలో పలువురు వాసవిమాల ధారణ దీక్షను నిర్వహించారు. వాసవిమాల ధరించిన వారు దీక్ష ప్రారంభంలోనే అర్ధమండలంగాని, మండలంగాని, ఉండేవిధంగా మాలధారణ ధరించిన వారు అర్హులన్నారు. ఈ నెల 31వ తేది వాసవిమాత ఆత్మార్పణ దినోత్సవం పురస్కరించుకుని ప్రత్యేక హోమాలు, వివిధ రకాల ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్క అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులు కావాలన్నారు. వాసవి మాత దీక్షను ఆచరించండి: ప్రతి సంవత్సరం అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం పురస్కరించుకుని ముందస్తుగా బద్వేలు పట్టణంలోని అనేకమంది వైశ్యులు వాసవిమాత మాలధారణ ధరించి పెనుగొండలో వెలసిన శ్రీవాసవిమాతను దర్శించుకోవడం జరుగుతుందని ఆవోపా అధ్యక్షులు నూకల రెడ్డెయ్య అన్నారు. 2025వ సంవత్సరంబద్వేలు పట్టణంలో అనేకమంది మాలధారణ చేపట్టి దీక్షలో ఉంటూ వాసవిమాతను స్మరించుకుంటూ అమ్మవారి కృపకు పాత్రులు కావడం సంతోషకరమనా న్నరు. అందరికీ వాసవిమాత ఆశీస్సులు ఉం డాలని వారు ఆకాంక్షించారు.



# కుష్ఠు వ్యాధిని సమూలంగా నిర్మూలిద్దాం




**ఖాజీపేట, జనవరి 20, ప్రభాతవార్త:**
కుష్ఠు వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి బాబు పిలుపు నిచ్చారు. ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యురాలు ఎస్.అయేషా సుల్తానా ఆధ్వర్యంలో ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలో ఉన్న ఖాజీపేట1లో ముస్లిమ్స్ వీధిలోని ఇళ్లను తనిఖీ చేశారు. అలాగే అప్పనపల్లి సచివాలయం, పుల్లూరు, రావులపల్లి, కొత్తపేట, చెములపల్లి, చెన్నముక్కపల్లి, నాగసానిపల్లి గ్రామంలోని కుష్టు వ్యాధి అనుమానిత కేసును నిర్ధారణ చేయడం జరిగింది. వ్యాధి పై అపోహలు, మూఢనమ్మకాల గురించి ప్రజలకి తెలియజేసారు. జాతీయ కుష్ఠు నిర్మూలన కార్యక్రమం జనవరి 20 వ తేది నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు జరుగుతుందని కుష్టు వ్యాధి నిర్ధారణ బృందం వైద్యులు డాక్టర్ విక్టర్ మనోహర్ తెలిపారు. వ్యాధికి సంబందించి వైద్య ఆరోగ్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, సచివాలయం సిబ్బంది కలిసి సర్వేలు నిర్వహించి, ప్రజలకు కుష్ఠు వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.అయేషా సుల్తానా మాట్లాడుతూ ఏయన్ యం లు, యం ఎల్ హెచ్ పి లు, ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కుష్ఠు వ్యాధిపై సర్వే చేస్తున్నారని, ఖాజీపేట మండలాన్ని కుష్ఠు వ్యాధి రహిత మండలంగా ఉండేందుకు అందరు కలిసి కృషి చేయాలనీ పేర్కొన్నారు. ఈసందర్భంగా కుష్టువ్యాధి లక్షణాల గురించి తెలియచేసారు. చర్మము పై స్పర్శ లేని మచ్చలు, మందమైన మరిసే జిడ్డు చర్మం, చెవుల పై వీపుపై ఎదపై నొప్పి లేని బొడిపెలు, రాగి వర్ణం లో ఉండే పొడలు, మచ్చలు, పాలిపోయిన, దురద లేని మచ్చలు, మొద్దుబారిన మచ్చలు ముక్కుదిబ్బడ, ముక్కులోని నుండీ రక్తం కారడం, కాళ్ళు, చేతులు తిమ్మిర్లు లేక జొములు కలిగి ఉండుట, చల్లని లేదా వేడి వస్తువులు గుర్తించలేకపోవడం, చేతులు నుండి వస్తువులు జారిపోవడం, కాళ్ళకు చెప్పులు జారిపోవడం, తెలియకుండా చేతులు, కాల్లలో బొబ్బలు రావడం, చేతి వేళ్ళు, కాలి వేళ్ళు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావడం మొదలైన లక్షణాలు ఎవరిలో కనిపించినా భయపడకుండా సంకోచించకుండా వెంటనే వైద్య సిబ్బందికి తెలియజేయాలని కోరారు. కుష్ఠు వ్యాధిగ్రాస్తుల్ని సకాలంలో గుర్తించి వారికి సరైన వైద్య సేవలు అందించాలని ప్రారంభ దశలో వ్యాధిని కనుగొని చికిత్స చేస్తే అంగవైకల్యం నివారణ చేయవచ్చు అని డాక్టర్ అయేషా సుల్తాన్ తెలిపారు. వాతావరణం మారుతున్న ప్రస్తుత తరుణంలో నీటిని కాచి చల్లార్చి తాగాలని, తాజాగా ఉండే ఆహారం తీసుకోవాలని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్యవిస్తరణ అధికారి బి.నాగభూషణం, హెల్త్ సూపర్ వైజర్స్ బి.కృష్ణ ప్రియ, ఏ.శోభన్ బాబు, ఈ.అరుణకుమారి, ఆశ నోడల్ ఆఫీసర్, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎం లు వెంకటసుబ్బమ్మ, సునీత, ఆశా కార్యకర్తలు, చంద్రకళ, రాజేశ్వరి మరియు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రారంభమైన రీ సర్వే



చిన్న మండెం జనవరి 20 ప్రభాతవార్త:
మండలంలోని చాకిబండ గ్రామం లో సోమవారం నుండి రీసర్వే, ఉప తహసీల్దార్ రెడ్డిబాబు పర్యవేక్షణలో ప్రారంభయ్యాయి.గత ప్రభుత్వంలో రీ సర్వే జరగకుండా ఆగిన గ్రామాలలో ప్రభుత్వ అదేశాల మేరకు రీ సర్వే కార్య క్రమాన్ని చేపట్టి నట్లు డిటి తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్వేయర్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



ములకలచెరువు, జనవరి 20, ప్రభాతవార్త
అంబేద్కర్ ఆటో యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. సోమ వారం ఆర్టిసి బస్టాండ్ సమీపంలోనే అంబేద్కర్ ఆటో యూనియన్ నందు ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షులుగా బయన్న, ప్రధాన కార్యదర్శిగా మధుసూ దన్, ట్రెజరర్‌గా ఆదినారాయణ, ఉప కార్యదర్శి రెడ్డిభాష, ప్రెసిడెంట్ నవీన్, వైస్ ప్రెసిడెంట్ ఇలియాస్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమి టీ సభ్యులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో నియోజకవర్గంలోని ఆటో యూ నియన్ కార్మికులు సమస్యలపై నిర్మాణాత్మకమైన ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఆటో కార్మికుల సమస్యలు హక్కుల కోసం ఉద్య మాలకు వెనకాడమన్నారు. ఆటో కార్మికులు సమస్యలపై నిత్యం పోరాడుతా మన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు శంకర, మా భాష, రా ము, తంబాల రాము, బాబ్జాన్, కాసిం, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో 12 మంది ముద్దాయిలకు జైలు శిక్ష

వీరపునాయునిపల్లి, జనవరి 20, ప్రభాతవార్త :
వీరపునాయునిపల్లి మండలంలో 2013 సం. లో జరిగిన హత్యా యత్నం కేసులో 12 మంది ముద్దాయిలకు 3 సం. ల జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ. 35 వేలు జరిమానా విధిస్తూ ప్రొద్దుటూరు అసిస్టెంట్ సెషన్స్ జడ్జి సత్య కు మారి సోమవారం తీర్పు ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు. సాక్ష్యాధారాలతో నేర నిరూపణ చేసి శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్.పి విద్యాసాగర్ నాయుడు అభినందించారు. ఈ కేసులో మండలం లోని సంగాలపల్లికు చెందిన చప్పిడి నారాయణ రెడ్డితో పాటు మరో 11 మందికి శిక్ష విధించారు.

## రీ సర్వే పారదర్శకంగా చేపట్టాలి



పీలేరు జనవరి 20 ప్రభాతవార్త ః
మండలంలో భూముల రీసర్వే పారదర్శకంగా చేపట్టాలని తహశీల్దార్ బీమేశ్వర్రావు అన్నారు. సోమవారం రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మండలంలోని వేపులబైలులో ఈ నెల 23 నుంచి మూడో విడత భూరీసర్వే జరుగుతుందని, రైతులు కూడా ఇందుకు సహకరించాలని కోరారు. పీజీఆర్ఎస్ మొత్తం 26 అర్జీలు వచ్చాయని, వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా ఎప్పటి సమ స్యలు అప్పుడే పరిష్కరించాలని ఇదేశించారు. ఈ సమావేశంలో డీటీ సుబ్రమ ణ్యం, సర్వేయర్ కిరణ్మయి, వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌కు డిప్యూటి సీఎం పదవిని అడగడం అనవసరం



వేంపల్లి, జనవరి 20, ప్రభాతవార్త :
నారా లోకేష్‌కు డిప్యూటీ సి.యం పదవిని ఇవ్వ మని కొందరు టిడిపి నాయకులు ముఖ్య మంత్రిని అడగడం హాస్యాస్పదం అని ఏపీసిసి ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. వేంపల్లి లో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. డిప్యూటీ సి.యం పదవి ఆరవ వ్రేలు లాంటిదని, అడ్డమే తప్ప ఉపయోగం లేదని ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ తొలి ముఖ్య మంత్రి,భారత మాజీ రాష్ట్రపతి, కాకలు తీరిన రాజకీయ నాయకుడు స్వర్గీయ నీలం సంజీవ రెడ్డి అన్నారు. భారత రాజ్యాంగం లో ముఖ్య మంత్రి, మం త్రుల ప్రస్తావన వుంది కానీ ఉప ముఖ్య మంత్రి ప్రస్తావన లేదన్నారు. రా జ్యాంగం లో 164 అధికరణ, క్లాజ్ (1) ప్రకారం గవర్నర్ ముఖ్య మంత్రిని ని యమిస్తారని, .ముఖ్య మంత్రి సలహా మేరకు మంత్రులను గవర్నర్ నియమి స్తారని, అంతే తప్ప ఉప ముఖ్య మంత్రిని నియమించరని ఆయన తెలిపారు. ఈ పదవికి ప్రోటోకాల్ వుండదని, అదనపు అధికారాలు, హక్కులు, బాధ్య తలు కూడా వుండవు అని తెలిపారు. అటువంటి ఆరవ వ్రేలు లాంటి, ప్రోటో కాల్ లేనటువంటి, రాజ్యాంగ ప్రతిపత్తి లేనటువంటి డిప్యూటీ సి.యం పదవి ని లోకేష్ కు ఇవ్వాలని కోరడం అనవసరం అన్నారు. లోకేష్ మీద ప్రేమ వుంటే, ఆయన పరిపాలనా సామర్థం మీద అంత నమ్మకం వుంటే టిడిపి నా యకులు లోకేష్ కు ముఖ్య మంత్రి పదవి ఇవ్వమని అడగాలని ఆయన చెప్పా రు. మొన్న శనివారం తిరుపతి జిల్లా,చంద్రగిరి మండలం కందులవారి పల్లి ఉప సర్పంచ్, టిడిపి మండల నాయకుడు రమేష్ చౌదరిని ఏనుగులు కాళ్ళతో తొక్కి చంపడం విచార కరం అని ఆయన అన్నారు. కర్నాటక రాష్ట్రం నుండి ఈ సమస్య పరిష్కారం కోసం పవన్ కళ్యాణ్ పట్టుకొచ్చిన కుంకీ ఏనుగులు ఏమయ్యాయో తెలియకుండా వుందన్నారు. ముఖ్య మంత్రేమో పదేపదే స్వ ర్ణాంధ్ర, సంతోష, ఆరోగ్య, సంపద ఆంధ్ర అంటున్నారని, అవి దేవుడెరుగు! ముందు సొంత జిల్లాలో, సొంత నియోజకవర్గం కుప్పం లో ఏనుగుల బెడద నుండి ప్రజలను రక్షించాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

## 25న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

కలికిరి, జనవరి 20, ప్రభాతవార్త:
మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 25వ తేదీ శనివారం మండలం ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్ అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో భానుమూర్తి రావు పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఎంపీ డీవో గ్రీవెన్స్‌దే కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు అన్ని శాఖల అధికారులు హాజరై సమావేశాన్ని విజ యవంతం చేయాలని ఎంపీడీవో కోరారు. మండల పరిషత్ సమావేశానికి వివి ధ శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన సమాచారంతో హాజరు కావాలన్నారు. ఈ సమావేశంలో కలికిరి మండలం హౌసింగ్ ఏఈ చంద్రశేఖ ర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వేణుగోపాల్‌రెడ్డిలు హాజరయ్యారు.

## డిప్యూటీ సిఎం పదవి ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం అంతర్గత అంశం



వేంపల్లి, జనవరి 20, ప్రభాతవార్త :
ఇటీవల డిప్యూటీ సీఎం పదవి గురించి టిడిపి పో లిట్బ్యూరో సభ్యుడు ఆర్ శ్రీనివాసులరెడ్డి, నెల్లూరు జిల్లా టిడిపి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డిలు స్పందించి వారి వ్యక్తిగత అభిప్రాయాన్ని వెల్లడించారని జనసేన పార్టీ నేత డా దాసరి రవిశంకర్ అన్నారు. వేంపల్లిలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడా రు. గతంలో పరిపాలన చేసిన ముఖ్యమంత్రులు, వి లువ లేని ఉప ముఖ్యమంత్రి పదవులు ఇచ్చారని అన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో అలాంటి అపోహలకు తావులేకుండా పరిపాలన దక్షత కలిగిన పవన్ కళ్యాణ్‌కు ఇచ్చారని చెప్పారు. ఎన్డీఏ కూటమిలోని ప్రధాన నాయకులు, ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, సిఎం చంద్రబాబునా యుడు, పవన్ కళ్యాణ్ లాంటి ముఖ్య నాయకులు కలిసి ఎవరికి ఎలాంటి పద వులు ఇవ్వాలని, సంప్రదిం పులు జరిపి, పదవులు నిర్ణయి స్తారని అన్నారు. రాష్ట్ర ప్రజలు ఉప ముఖ్య మంత్రి పదవి గురించి ఎలాంటి అపోహలకు తావు ఇవ్వకుండా ఉండాలని దాసరి రవిశంకర్ తెలిపారు

## నారాయణపల్లెలో ఉచిత పశు వైద్య శిబిరం



దువ్వూరు, జనవరి 20, ప్రభాతవార్త:
రిలయన్స్ ఫౌండేషన్ మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలం లోని నారాయణపల్లె గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ రవీంద్రారెడ్డి పాల్గొని పశువులకు ఉచిత వైద్యమును అందించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పశు రైతు లు వైద్యుల సూచన మేరకు మినరల్ మిక్చర్ ఇచ్చినట్లు అయితే పశువులు సకాలంలో ఎదకు వచ్చి కట్టు నిలుస్తుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో 60 పశువులు,190 జీవాలకు వైద్యము అందించారు. అలాగే రిలయన్స్ ఫౌండేషన్ జిల్లా ప్రతినిధి అమీర్ గారు మాట్లాడుతూ రైతులు వాతావరణ వర్షము సమాచారము వ్యవసాయ పశు పోషణ సమాచారం కోసం ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 1800 419 8800ను సంప్రదించి ఉచిత సలహాలు మరియు సూచ నలను పొందవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది బ్రహ్మయ్య , లక్ష్మీకాంత్ మరియు రిలయన్స్ ఫౌండేషన్ జిల్లా ప్రతినిధి అమీర్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు .

## ట్రిపుల్ ఐటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ కు ప్రతిభా అవార్డు




వేంపల్లి, జనవరి 20, ప్రభాతవార్త :
ఆర్జీయూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో పని చేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చల్లా రత్నకుమారికి సావిత్రి బాయి పూలే జాతీయ ప్రతిభా అవార్డు దక్కింది. ఈనెల 19న దక్షిణ భారత ప్రైవేట్ లెక్చ రర్స్, టీచర్స్ ఆర్గనైజేషన్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పి.నాగయ్య ఆధ్వర్యంలో గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞాన మందిర్ అసెంబ్లీ హాలులో ప్రతిభా అవార్డుల ప్రధానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆర్కేవ్యాలీ ట్రిపు ల్ ఐటీలో కంప్యూటర్ సైన్స్ విభాగధిపతి డాక్టర్ చల్లా రత్నకుమారి ప్రతిభతో పాటు కాంట్రిబ్యూషన్‌ని గుర్తించి ఈ అవార్డును ఎంపిక చేశారు. ఎమ్మెల్సీ లక్ష్ మణరావు చేతుల మీదుగా ఈ అవార్డును ప్రదానం చేశారు. అవార్డు దక్కడం పట్ల డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, పరిపాలనాధికారి రవికుమార్, అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేశారు. అలాగే అభినందనలు తెలియజేశారు.

## బ్యాంకుల్లో బద్రత చర్యలు పాటించాలి



వేంపల్లి, జనవరి 20, ప్రభాతవార్త :
బ్యాంకుల్లో పటిష్టమైన భద్రత చర్యలు పాటించాలని వేంపల్లె సిఐ ఏ.సురేష్ రెడ్డి సూచించారు. పులివెందుల డిఎస్పీ ఆదేశాల మేరకు సోమవారం పట్టణం లోని పలు బ్యాంకుల వద్దకు వెళ్లి భద్రతా చర్యలపై ఆయన సమీక్షించారు. అనంతరం బ్యాంకు సిబ్బందితో సమావేశం నిర్వహించారు. దొంగతనాలు జ రగకుండా ముందస్తు జాగ్రత్తలు, పలు బద్రత అంశాలపై తగిన సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు తిరుపాల్ నాయక్, రంగారావు పాల్గొన్నారు.

## పలు వాహనాలను తనిఖీ

రాయచోటి జనవరి 20 ప్రభాత వార్త
పట్టణంలోని దిబ్బల బడి వద్ద అర్బన్ ఎస్సై మహమ్మద్ జహీర్ తన సి బ్బందితో పలు వాహనాలను తనిఖీ చేశారు.ఈ తనిఖీలలో వాహనాల సంబం ధిత పత్రాలు లేకుండా వాహనాలను నడుపుతున్న పలువురికి జరిమానాలను విధించారు. అలాగే యూనిఫామ్స్ లేకుండా ఆటోలు నడుపుతున్న వారిని ఆపి కచ్చితంగా యూనిఫామ్ ధరించాలని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మహ మ్మద్ జహీర్ మాట్లాడుతూ పట్టణంలోని యువత తమ ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్లను మార్చి అధిక శబ్దంతో వాహనాలను నడుపుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని సంబంధిత విషయమై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు.అలాగే ప్రతి ఒక్కరూ వాహనాన్ని నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని వాహనదారులకు విజ్ఞప్తి చేశారు.



## 23న హాకీ ఎంపికలు

పులివెందుల, జనవరి 20, ప్రభాతవార్త :
కడప వైఎస్ఆర్ జిల్లా హాకీ బాలికల సబ్ జూనియర్, జూనియర్ బాలికల, సీని యర్ మహిళల ఎంపికలు 23న కడప లోని వైఎస్ఆర్ స్పోర్ట్స్ స్కూల్ నందు నిర్వహిస్తున్నట్లు కడప జిల్లా హాకీ సెక్రటరీ ఎం.శేఖర్ తెలియజేశారు. సబ్ జూనియర్ బాలికలు తేది: 01.01.2009 తరువాత జన్మించిన వారు, జూనియర్ బాలికలు తేది: 01.01.2006 తరువాత జన్మించిన వారు, సీనియర్ విభాగమునకు వయోప రిమితి లేదన్నారు. అన్ని విభాగముల బాలికలు, హాకీ ఆంధ్ర ప్రదేశ్ జరుపబోవు రాష్ట్ర హాకీ చాంపియన్ షిప్ నందు పాల్గొంటారన్నారు. ఎంపికలో పాల్గొనబోవు సబ్ జూనియర్, జూనియర్ క్రీడాకారిణిలు తమ వెంట ఆధార్ కార్డు మరియు బర్త్ సర్టి ఫికెట్ తీసుకొని తేది: 23.01.2025 ఉదయం 9:00 లకు, వైఎస్ఆర్ స్పోర్ట్స్ స్కూల్ హాకీ మైదానంలో హాజరు కావలెనని ఆయన తెలియజేశారు.

## 390 పశువులకు వైద్య సేవలు



కలికిరి, జనవరి 20, ప్రభాతవార్త:
మండలంలోని పత్తేగడ పంచాయతీ పల్లెంవారిపల్లి, బాలాయకుంట వడ్డెపల్లెలో సోమవారం నిర్వహించిన ఉచిత పశు ఆరోగ్య శిబిరంలో 390 పశువులకు, గొర్రెలకు వైద్య సేవలు అందించినట్లు పశువైద్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డా.వెంకట ముని నాయుడు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉచిత పశు ఆరోగ్య కేంద్రా లను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ శిబిరంలో 256 పశువులకు, గొర్రెల కు నులిపురుగుల నివారణ మందును పంపిణీ చేయడం జరిగిందన్నారు. 45 గైనిక్ చికిత్సలు, 25 సాధారణ చికిత్సలు అందించామన్నారు. అదే విధంగా పశువులకు, గొర్రెలకు, మేకలకు సూలు పరీక్షలు నిర్వహించడం జరిగింది. 256 జంతువులకు పిడుదుల మందును సరఫరా చేయడం జరిగింది. ఈ శిబిరంలో 67 మంది రైతులు పాల్గొనడంతో ఉచిత పశు ఆరోగ్య వైద్యశిబిరం విజయవంతమైంది. ఈ కార్యక్ర మంలో పత్తేగడ పంచాయతీ సర్పంచ్ రెడ్డమ్మ, కలికిరి మండలం పశువైద్యాధికారి డా.గిరినాథ్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి గిరి, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్‌డేలో పలు సమస్యలు పరిష్కారం

కలికిరి, జనవరి 20, ప్రభాతవార్త:



తహసీల్దార్ కార్యాలయం లో సోమవారం జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశాల మే రకు తహసీల్దార్ మహేశ్వరీభా య్ గ్రీవెన్స్‌డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి మండలంలోని 14 గ్రామ పంచాయతీల నుంచి అధిక సంఖ్యలో రెవెన్యూ స మస్యలపై తహసీల్దార్‌కు అర్జీలు అందించారు. పలు రెవెన్యూ సమస్యలను తహ సీల్దార్ రైతుల సమక్షంలోనే రెవెన్యూ సిబ్బందితో చర్చించి అక్కడికక్కడే కొన్ని సమ స్యలు పరిష్కరించడం జరిగింది. మరికొన్ని సమస్యలను రెవెన్యూ సిబ్బంది ద్వారా గ్రామాల్లో పర్యటించి రైతుల సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని తహసీల్దార్ రైతులకు భరోసా ఇచ్చారు. ఇటీవల పంచాయతీలో జరిగిన రీ సర్వేలో పలు రెవె న్యూ సమస్యలు రావడం జరిగింది. ఆసమస్యలపై రైతులు అర్జీల ద్వారా తహసీ ల్దార్‌కు విన్నవించారు. ఆ సమస్యలను గ్రామాల్లో పర్యటించి పరిష్కరించాలని వీఆ ర్వోలను తహసీల్దార్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు ప్రసాద్‌రెడ్డి, ఆదిల క్ష్మి, సురేష్‌కుమార్‌రెడ్డి, శిల్పకుమారి, నరేంద్ర కుమార్‌రెడ్డి, గౌరి, నరేష్, సుల్తాన్, కలికిరి మండల సర్వేయర్ రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

## రెండు గ్రామాలలో పశు ఆరోగ్య శిబిరాలు

చిన్నమండెం జనవరి 20 ప్రభాతవార్త:
ప్రభుత్వం పశువుల అభివృద్ధి ఆరోగ్యం కొరకు 20 వ తేదీ నుండి 31 వ తేదీ వరకు నిరహించడం కోసం ప్రవేశపెట్టిన పశు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసారు. అందులో భాగంగా మండలంలో సోమవారం కలిబండ, బలిజపల్లె రెండు గ్రామాల లో పశు వైద్యాధికారి గణేష్ ఆధ్వర్యంలో శిబిరాలు ఏర్పాటు చేసారు. ఈ శిబిరాలలో ఆవులకు, దూడలకు, గొర్రెలకు నట్టల నివారణ మందు త్రాగించారు, అలాగే వివిద ఆరోగ్య సమస్యలపై పాడి రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారు. మందులు పంపి ణీ చేసారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు,



## విజయవంతమైన పశువైద్యశిబిరం



రాజుపాళెం,జనవరి20,ప్రభాతవార్త.
మండల పరిధిలోని కొర్రపాడు గ్రామంలో సోమవారం నిర్వహించిన పశువైద్యశిబిరం విజయవంతమైనది. ఈవైద్యశిబిరంను కెసి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చేర్మేన్ ధనిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పశుసంపదను పెంపొంది చుకొనుటకు ప్రభుత్వ పథకాలను సద్వినియోగించుకోవాలని తెలిపారు. గ్రామాలలోని పశువైద్యశాలలో అన్నివసతులతో మంచి సౌకర్యాలను కల్పిస్తామని తెలిపారు. డిప్యూటి డైరెక్టర్ కె.వి.బ్రహ్మం మాట్లాడుతూ రైతుకు వ్యవసాయపంటలతో పాటు పాడిపరిశ్రమ ముఖ్యమని పశుపో షణ పెంపొందించుటకు ప్రభుత్వం మంచి పథకాలను ప్రవేశపెట్టినదని వాటిని వినియోగించకొని అభివృద్ధి చెందాలని తెలిపారు.ఈశిబిరంలో 42 పశువులకు గర్భకోశవ్యాధి చికిత్స, లేగదూడలకు నట్టలనివారణ మందు త్రాగించటంతోపాటు వ్యాధినిరోధక టీకాలు, రైతులకు పాడిపరి శ్రమ ఆవశ్యకతను తెలుపుతూ శాస్త్రీయయాజమాణ్య పద్దతులను ఏడి డాక్టరు వెంకటేశ్వర్లు వివరించారు. ప్రభుత్వంప్రతిష్టాత్మకంగా నిర్వహిం చు పశువైద్యశిబిరాలను అన్ని గ్రామాలలో 20 నుండి 31వతేది వరకు నిర్వహించనున్నట్లు రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధి కారి టి.లక్ష్మీ కోరారు. ఈ కార్యక్రమంలో జాషువా,రెహానా,శివానందు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు నట్టల నివారన మందులు పంపిణీ



గుర్రంకొండ, జనవరి 20, ప్రభాతవార్త
గుర్రంకొండలోని కొత్తపేట, తాళెంవీధిలోని పశువులకు నట్టల నివా రన మందులు సోమవారం పంపినీ చేయడం జరిగింది. ఈ కార్యక్ర మం మండల టిడిపి అధ్యక్షులు నాయిని జగదీష్‌కుమార్, మాజీ సర్పం చ్ నౌషాద్‌అహ్మద్‌ల అధ్వర్యంలో ఈ మందులు పంపిణీ కార్యక్రమం జరిగింది. పాసు ఆరోగ్య శిబిరాల క్రింద పశువులకు డీవార్మింగ్ మం దులు, నట్టల నివారన మందులు పంపిణీ చేశారు. సూలు అవులను చెక్ చేసి రైతుల అనుమానాలను నివృత్తి చేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో పశువైద్యాధికారులు బి. సునీల్‌నాయక్, బి. దీపిక మరియు, సుధాకర్, సిబ్బంది తదితర రైతులు పాల్గొన్నారు.

## అధికారులను భేదిరించడం తగదు.

రాయచోటి జనవరి 20 ప్రభాత వార్త
గత 2024 ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీకి ఓటు వేసి ప్రస్తుతం తాము టీడీపీ అంటూ ఫీల్డ్ అసిస్టెంట్ నియామకంలో అధికారులపై ఇష్టానుసా రం వ్యవహరించడం తగదు అని వంగిమల్ల తెలుగుదేశం నాయకులు కల్లూరి ప్రతాప్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. తొలగించబడిన ఫీల్డ్ అసిస్టెంట్ ఎంపిడిఓ కార్యాలయానికి వెళ్లి అధికారులపై దాడికి యత్నిం చడం ఏంటి అని ఆయన ప్రశ్నించారు. 2 సంవత్సరాలుగా వంగిమళ్ల ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేసి అక్రమ ఆర్జనకు పాల్పడ్డాడు. సంబంధిత శా ఖ అధికారులు విచారించి అవినీతి అక్రమాల తేలడంతో తొలగించడం జరిగింది. ఆ స్థానంలో అర్హులైన వారిని తిరిగి నియమించడం జరిగిం ది. ఇందులో ఎంపిడిఓ, అధికారులు నిబంధనలకు అనుగుణంగానే ఫీల్డ్ అసిస్టెంట్ భర్తీ చేయడం జరిగింది. తొలగించిన ఫీల్డ్ అసిస్టెంట్ ప్రస్తుతం ఆయన భార్యను ఫీల్డ్ అసిస్టెంట్‌గా నియమించుకోవాలని ఎం పిడిఓను దుర్భాష లాడటం మాత్రమే కాకుండా దాడికి యత్నం చేశారు. కొందరు రాజకీయ ప్రోద్బలంతో అధికారులపై దాడులు చేస్తే చట్ట పరమైన చర్యలు తప్పవు. ఇలాంటి వారికి సిఫారసు లేఖలు ఇచ్చి ప్రోత్సహిస్తున్న వారు కూడా పునరాలోచించుకోవాలని కోరుతున్నావన్నా రు. ఈ విషయమై వీరబల్లి ఎంపీడీవో నూర్జహాన్‌ను వివరణ కోరగా తమతో దౌర్జన్యంగా వ్యవహర్నిచ్చింది వాస్తవమేనని కార్యాలయంలో ఎవరితో ఎలా మాట్లాడాలని చెప్పడంతో వెళ్ళిపోయాడు అన్నారు.



## దళితులపై అగ్రవర్ణాల ఆంక్షలు అరికట్టాలి

రాయచోటి జనవరి 20 ప్రభాతవార్త
దళితులకు వ్యవసాయ భూమిని ఇంటి స్థలాలను స్మశానముకు స్థలమును కేటాయించాలి దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మంచాల హరికుమార్ అన్నమయ్య జిల్లా మదనపల్లి మం డలం పొన్నూట పాలెం గ్రామం పనసమాకుల పల్లెకు చెందిన దళితులకు వ్యవసాయ భూమి ఇంటి స్థలాలు స్మశానం కు స్థలం కేటాయించాలి అని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మం చాల హరికుమార్ ఆధ్వర్యంలో పనసమాకులపల్లి దళితులతో కలిసి రాయచోటి కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచాల హరికుమార్ మాట్లాడుతూ 100 కుటుంబాల అక్రవర్ణాల అధిపత్యం 20 కుటుంబాల దళితులపై రుద్దుతున్నారని దళితులు పశువులను మేత కొరకు బయటకు తోలుకు వెళ్లాలంటే అగ్రకులస్తుల భూమిలో వెళ్లాల్సి ఉన్నందున అగ్రకులస్తులు వారి భూమిలో వెళ్ళనీయకుండా పశువులను మేపుకోలేని దుస్థితి కి తెచ్చారని, పల్లెలో దళితులని చిన్నచూపుతో బజార్ లో సైతం స్వేచ్ఛగా తిరిగేం దుకు కులం అడ్డొస్తుందని పేర్కొన్నారు. దళితవాడకు సరైన స్మశాన వాటిక సైతం లేదని వాపోయారు. ఈ సమస్యలన్నింటినీ జాయింట్ కలెక్టర్ గారికి వివరించి దళితులకు పొన్నుట పాలెం గ్రామంలో సర్వేనెంబర్ 236 లో 170 ఎకరాలు, 271 సర్వేనంబర్‌లో 7 ఎకరాల 50 సెంట్లు విస్తీర్ణము ప్రభుత్వ భూమి గయాలుగా కలగని ఈ గయాల భూమి నందు దళితులకు వ్యవసాయ భూమిని, ఇంటి స్థలాల ను, స్మశానంకు స్థలం కేటాయించాలని కోరగా జాయింట్ కలెక్టర్ స్పందించి మదనపల్లె సబ్ కలెక్టర్‌కి రెఫర్ చేసి మదనపల్లి సబ్ కలెక్టర్‌చే మీ సమస్య ను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో పనసమాకుల పల్లె దళితులు రమణ, నాగరాజు, సుబ్రమణ్యం, నరసింహులు, రెడ్డెమ్మ, శ్రీరాములు, తిప్పమ్మ, కృష్ణప్ప, అక్కులమ్మ, మునెమ్మ, వసంత తదితరులు పాల్గొన్నారు.



**CHANGE OF NAME OF WIFE OF SERVING SOLDIERS**

I, MRS N Suhasini is spouse of No 4374445Y Hav Clk Perugu Peeraiah residing of House No 4/451-UP, Super Bazar, PO- Proddatur, Dist-YSR Kadapa, Andhra Pradesh -516360 have changed my Name from N SUHASINI to PERUGU SUHASINI vide Affidavit No AP58525676776614X of dated 20 Jan 2025, at Banaganapalli, Nandyal dist.(A.P)

**CHANGE OF DAUGHTER NAME OF SERVING SOLDIER**

I No 4374445Y Hav Clk PERUGU PEERAIAH is legally the father of MISS VEERA GAYATHRI residing of House No 4/451-UP, Super Bazar, PO- Proddatur, Dist-YSR Kadapa, Andhra Pradesh -516360 have changed my daughter Name from VEERA GAYATHRI to PERUGU VEERA GAYATHRI vide Affidavit No AP58522921946952X dated 20 Jan 2025, Banaganapalli, Nandyal, dist.(A.P.

**CHANGE OF SON NAME OF SERVING SOLDIER**

1, No 4374445Y HAV Clk PERUGU PEERAIAH is legally the father of MASTER PEERA SAATVIK residing of House No 4/451-UP, Super Bazar, PO-Proddatur, Dist-YSR Kadapa, Andhra Pradesh -516360 have changed my Son Name from PEERA SAATVIK to PERUGU PEERA SAATVIK vide Affidavit No AP58524937734701X dated 20 Jan 2025, Bangana palli, Nandyal, dist. A.P.

## నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలి



**రాయచోటి జనవరి 20 ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా ఎస్పి విద్యాసాగర్‌నాయుడు పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు ఆధ్వర్యంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను ముఖాముఖి మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులను సంబంధిత పోలీసు అధికారులకు అప్పగించి సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యత నిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్‌డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. సదరు ఫిర్యాదులను ప్రజాసమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

## నాణ్యమైన విద్యనందించటమే లక్ష్యం

**రూ.42 లక్షలతో కంప్యూటర్, గ్రంథాలయ భవనాల నిర్మాణం**

**ఎమ్మెల్యే షాజహాన్‌బాషా**



**మదనపల్లెక్రైం, జనవరి 20 ప్రభాతవార్త :**

విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించటమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్, గ్రంథాలయ భవన నిర్మాణలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రైమినిస్టర్స్ స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా (పిఎంశ్రీ) పథకంకు ఎంపిక కావటం జరిగిందన్నారు. పిఎంశ్రీ పథకం కింద పాఠశాలకు రూ.42లక్షల నిధులు మంజూరు కావటంతో విద్యార్థులకు ఉపయోగపడే కంప్యూటర్, గ్రంథాలయ భవన నిర్మాణాలు చేపట్టడం జరుగుతోందన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అధ్వర్యంలో పాఠశాలల అధునీకరణ చేపట్టడం జరుగుతోందన్నారు. నారా లోకేష్ ప్రత్యేక శద్ధ వహించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే చర్యలు తీసుకోవటం జరుగుతోందన్నారు. ఇప్పటికే విద్యాశాఖ ప్రక్షాళన ప్రారంభించారని, రాబోవు విద్యా సంవత్సరం నుంచి కొత్త విధానంలో విద్యాభోదన జరుగుతుందన్నారు. అనంతరం గదుల నిర్మాణంకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓలు ప్రభాకర్‌రెడ్డి, రాజగోపాల్, హెచ్‌ఎం సుబ్బారెడ్డి, మహమ్మద్‌ఖాన్, ఆర్‌వి.రమణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సేంద్రియ ఎరువుల వ్యవసాయమే ఆరోగ్యకరం



**తంబళ్లపల్లె జనవరి 20 ప్రభాతవార్త ః**

నేటి ఆధునిక సమాజానికి సేంద్రియ ఎరువు వ్యవసాయంతో పండించే పంటల ఫల సాయం ఆరోగ్యానికి మంచిదని ఏపీఎం గంగాధర్,ఏవో థామస్ రాజాలు పిలుపునిచ్చారు. సోమవారం ఐకెపి కార్యాలయం ఎదుట ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిటీ నేచర్ ఫామ్ ఆధ్వర్యంలో సేంద్రియ ఎరువులతో తయారుచేసిన కూరగాయల స్టాల్‌ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేంద్రియ ఎరువుల వ్యవసాయంలో భాగంగా విత్తన శుద్ధికి జీవామృతం, చీడపీడల నాశనానికి ఘన, ద్రవ జీవామృతం పిచికారి తో పాటు తెగుళ్ల నివారణకు పుల్లటి మజ్జిగ కోడిగుడ్ల నిమ్మ ద్రావణం ప్రయోజన కార్యగా నిలిచినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునాథ్ మాట్లాడుతూ మండలంలోని పరుసతోపు పంచాయతీ గోళ్ళ పల్లె, ఎర్రసాని పల్లె, ఎద్దుల వారి పల్లి, కన్నెమడుగు, గుండ్ల పల్లెలలో సేంద్రియ ఎరువుల పంటల సాగు ప్లాంటేషన్లు ఏర్పాటుతో రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్లాంట్లో సుమారు 350 ఎకరాలలో పైలెట్ ప్రాజెక్టుగా రైతులకు అవగాహన కార్యక్రమాల ద్వారా భవిష్యత్తులో సేంద్రీయ వ్యవసాయంపై దృష్టి సారించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ప్రెసిడెంట్ రామలక్ష్మి, ఎల్‌ఐ రాజు, హెచ్ ఎన్ రుక్మిణి, మోడల్ మేకర్ సుబ్బరాం, సిద్ధమల్లు, రెడ్డప్ప, సుగుణ, నిజాముద్దీన్, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## నాయకుల వ్యాఖ్యలపై అధిష్ఠానం సీరియస్

**మైదుకూరు, జనవరి 20, ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో తెలుగుదేశం నాయకులు చేసిన వ్యాఖ్యలపై నారా లోకేష్‌ను డిప్యూటీ సీఎం చేయాలని మాట్లాడడం ఈ మాటలపై తెలుగుదేశం పార్టీ నాయకుల నుండి వస్తున్న ప్రతిపాదనలపై హైకమాండ్ సీరియస్ గా ఉన్నట్లు సోషల్ మీడియాలో వైరల్ అంతేకాకుండా ఈ అంశంపై ఎవరూ మాట్లాడవద్దని ఆదేశించిన హైకమాండ్ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు మీడియా ముందు బహిరంగ ప్రకటనలు చేయవద్దని సూచనలు చేసినట్లు సమాచారం. ఎన్డీఏ కూటమి నేతలు చర్చించుకున్నాకే నిర్ణయాలు ఉంటాయని స్పష్టం చేసిన హైకమాండ్ వ్యక్తిగత అభిప్రాయాలను పార్టీపై రుద్దవద్దని తేల్చి చెప్పినట్లు సమాచారం.

## విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ

**గాలివీడు, జనవరి 20(ప్రభాతవార్త):**



అతెనా సోలార్ రెన్యూవబుల్ ఎనర్జీ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు. సోమవారం తూముకుంట గ్రామం ఎగువమూల గ్రామంలోని 2 మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలకు క్రీడా సామాగ్రిని విద్యాధికారులు పిల్లి నాగరాజు, శ్రీనివాసులు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా విద్యాధికారులు మాట్లాడుతూ పాఠశాలలకు అందజేసిన క్రీడా సామాగ్రిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన అతెనా సోలార్ పవర్ ప్రాజెక్ట్ వారు మరిన్ని సామాజిక కార్యక్రమాలను చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సోలార్ సీఎస్ఆర్ ప్రాజెక్టు శిరీషా రాజశేఖర్, ప్రేరణ స్వచ్ఛంధ సంస్థ రీజనల్ కోఆర్డినేటర్ స్వర్ణలత, స్టేట్ రీసోర్స్ పర్సన్ సయ్యద్ నబీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ మమత తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగ సాయి హారతుల ఉత్సవం





**బద్వేల్ అర్బన్, జనవరి 20 ప్రభాతవార్త**

పట్టణంలోని నాగభూషణం కళ్యాణ మండపంలో సోమవారం సాయి టీవీ వారి ఆధ్వర్యంలో సాయి హారతుల ఉత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. 1912 వ సంవత్సరం జనవరి 20 తేదీన సాయిబాబాకు తొలి హారతి ఇచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహించ నున్నట్లు నిర్వాహకులు మున్సిపల్ వైస్ చైర్మన్ సాయి కృష్ణ తెలిపారు. సాయంత్రం 5 గంటలకి సంగీత సత్సంగం, 6.30 గంటలకు హారతుల వైభవం, 8 గంటలకు సేజ్ హారతి అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమం కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం పలువురు ఆత్మీయ అతిధులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యాదాల కృష్ణమూర్తి మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పద్ధతి చంద్రశేఖర్ పత్తి రాజా గారి కృష్ణమూర్తి దర్శి వెంకటేశ్వర్లు డాక్టర్ దిలీప్ గుప్తా బస్సు సురేష్ బాబు శ్రీధర్ కొలిశెట్టి కృష్ణయ్య మోహన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## జేసీకి వినతి పత్రం ఇచ్చిన రైతు సంగం నాయకులు

**రాయచోటి జనవరి 20 ప్రభాత వార్త**

అన్నమయ్య జిల్లా రాయచోటి లో కూరగాయలు మార్కెట్ రాత్రి ఒంటిగంట సమయములో వేలం పాటు పెట్టి రైతులను ఇబ్బంది పెడుతున్నారని సోమవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి రాయచోటి ఏరియా కార్యదర్శి బాలకృష్ణారెడ్డి అధ్యక్షులు హరినాథ నాయుడు ఆధ్వర్యంలో జెసి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ వినతి పత్రంలో కూరగాయల మార్కెట్ యజమానులు రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు. రాత్రి ఒంటిగంట టైములో వేలం పాట పెట్టి తనకు అనుచరులుగా ఉండబడినటువంటి వాళ్ళను బ్రోకర్లు దగ్గర పెట్టుకుని ఇష్టానుసారంగా వాళ్ల రేట్లు పెట్టి పక్కన పెట్టుకుని అదే సరుకు తెల్లారి ఐదు గంటల టైములో కొనసాగిస్తూ రాయచోటిలో ఉండబడినటువంటి చిన్న చిన్న వ్యాపారస్తులు మండీల దగ్గరికి వస్తే అధిక రేట్లకు వారికి అమ్మ చూపుతున్నారు. ఇటువైపున రైతులు నష్టపోయిరి అటువైపున తినేవాళ్లు కూడా నష్టపోయిరి ఈ మండి యజమానులు అధికారులు అండ దండలతో ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారు. ఈ విధంగా జరుగుతుంటే మీ సంఘాలు ఏం చేస్తున్నాయని మేము పల్లెల్లోకి పోతే మమ్మల్ని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈ విధంగా ఉందని ఈరోజు జెసి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. జెసి మున్సిపల్ ఆఫీసర్ ఏడి ని పిలిచి దీని పరిష్కారం చేయమని మమ్మల్ని ఏడి దగ్గరికి పంపడం జరిగింది. ఈ విషయం మళ్ళీ ఏం జరిగిందని నా దృష్టికి రావాలని సార్ సానుకూలంగా స్పందించారు. ఏడి బయటకు వచ్చిన తర్వాత మమ్మలను ఏరి రైతులు ఎవరు



ఇచ్చినారు మీరు సంఘాలు మీరు ఉన్నారే తప్ప ఎవరు రైతులొచ్చినారని మమ్మల్ని ప్రశ్నిస్తున్నాడు. ఈ విధంగా జరుగుతూ ఉంటే రైతులకు ఏ న్యాయం జరుగుతుందో పై అధికారులు మీరే న్యాయం చేయాలని మేము రైతు సంఘం డిమాండ్ చేస్తున్నాం. ఇది ఇట్లే కొనసాగి నాలుగు గంటలకు ఐదు గంటలకు వేలం పాట పెట్టని తర్వాత మేము రైతులతో అనేకమై ఆందోళన చేసేదానికి కూడా సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాం. ఈ సమావేశానికి రాయచోటి ఏరి యా రైతు నాయకులు మల్లికార్జున్, రాజు, సుధాకర్ ఆంజనేయులు, లక్ష్మిరెడ్డి, రమణ హాజరు కావడం జరిగింది.

## భూ రీ సర్వే సక్రమంగా నిర్వహించాలి

**దువ్వూరు, జనవరి 20, ప్రభాతవార్త:**



ప్రభుత్వ ఆదేశాల మేరకు భూ రీ సర్వే సక్రమంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు మండల తహసీల్దార్ ఇక్బాల్ బాష తెలిపారు. పైలెట్ ప్రాజెక్టుగా మండలంలోని ఇదమడక రెవెన్యూ గ్రామాన్ని ఎంపిక చేశారని సోమవారం భూ రీ సర్వేను చేపట్టడం జరిగిందని అందులో భాగంగా ఇడమడక గ్రామంలో నిర్వహించామని అన్నారు. ఏ సర్వే నెంబర్ ఎప్పుడు రీ సర్వే చేస్తారో ఆ విషయాన్ని రైతులకు ముందుగా తెలియచేసి కొలతలు వేస్తారన్నారు. ఇప్పటికే సిబ్బందికి శిక్షణ ఇచ్చామన్నారు. విలేజ్ సర్వేయర్లు, వీఆర్వోలు, మండల సర్వేయర్ పర్యవేక్షణలో ఈ రీ సర్వే కార్యక్రమం జరుగుతుందని, రైతులు దగ్గర ఉండి తమ పొలాలను రీ సర్వే చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కరిముల్ల, సర్వేయర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ హజరత్ మిస్తుమియ్యా వలీ దర్గా గంధ మహోత్సవం



**సిద్దవటం, జనవరి 20, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన సిద్దవటం బత్తేరు కట్ట వద్ద వెలసిన శ్రీశ్రీశ్రీ హజరత్ మిస్తుమియ్యా వలీ దర్గా గంధ మహోత్సవాన్ని సోమవారం రాత్రి నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. హజరత్ మిస్తుమియ్యా వలీ దర్గా వద్ద నుంచి జెండా ఊరేగింపును కడప–బద్వేలు ప్రధాన రహదారి మీదుగా మహబూబ్ సుభహాని దర్గా వద్దకు తీసుకెళ్లి అక్కడి నుంచి దర్గా వద్దకు తెచ్చి ప్రతిష్టించారు. మంగళవారం ఉరుసు మహోత్సవాన్ని నిర్వహించి ఉరుసు మహోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ముస్లిం సహోదరులు ఉరుసు మహోత్సవంలో పాల్గొనాలని నిర్వాహకులు తెలిపారు.

## ఇసుక రీచ్‌పై ఫిర్యాదు



**సిద్దవటం, జనవరి 20, ప్రభాతవార్త:**

ఎటువంటి నుమతులు లేకుండా జంగాలపల్లె పెన్నానదిలో ఇసుక రవాణా జరుగుతుంతోందని సోమవారం కడప కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తెదేపా నేతలు జ్యోతి మోహన్‌రెడ్డి, సయ్యద్ జవహర్ బాషా, దశరథ నాయుడు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా పెద్ద పెద్ద వాహనాలతో ఇసుక తరలిస్తున్నారని ఫిర్యాదు చేశారు. సిద్దవటం ఇన్‌ఛార్జి మండల తహసీల్దార్ మాధవీలతను జంగాలపల్లె ఇసుక రవాణాపై వివరణ కోరగా ఉన్నతాధికారుల ఆదేశాలతో ఆ ప్రాంతానికి వెళ్లి తనిఖీ చేశామని ఒంటిమిట్ట మండలం గొల్లపల్లి ఇసుక రీచ్‌కు ప్రభుత్వ అనుమతులు ఉన్నాయని కడప మైన్స్ శాఖ అధికారులు పెన్నా నదిలో ఒరెండు మండలాలకు సంబంధించిన ఇసుక రీచ్ హద్దులు ఏర్పాటు చేశారని ఎటువంటి అక్రమ రవాణా జరగలేదని ప్రభుత్వ నిబంధనల ప్రకారమే గొల్లపల్లె ఇసుక రవాణా, జంగాలపల్లె ప్రాంతం నుంచి జరుగుతుందన్నారు.

## మండల తహసీల్దార్‌కు వినతి

**సిద్దవటం, జనవరి 20, ప్రభాతవార్త:**

మండలంలోని భాకరాపేట సమీపాన 11వ పోలీసు పటాలం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నూతనంగా జనవరి 6వ తేదీ నుంచి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వంట ఏజెన్సీ సమకూర్చడానికి విజయకుమారిని పిల్లల తల్లిదండ్రులు ఎన్నుకొని భోజనం అందిస్తున్నారు. సోమవారం విద్యా కమిటీ చైర్మన్ హరికృష్ణ మాట్లాడుతూ పాత వంట ఏజెన్సీ వారు వంట గది రూము తాళాలు వేసుకొని ఇంత వరకు గది అప్పగించలేదని దీని ప్రభావం వల్ల స్కూల్లో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం తినడానికి ఇబ్బందులు పడుతున్నారని సమస్య పరిష్కారం చేయాలని మండల ఇన్‌ఛార్జి తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పుత్తా విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## గంటా శ్రీరాములు సేవలు మరువలేనివి

**: వైవీయూ ఈసీ మెంబర్ కొండపల్లి సుబ్బారావు**



**బద్వేలు అర్బన్, జనవరి 20 , ప్రభాతవార్త :**

మానవతావాది, అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల ఆదరాభిమానాలు పొందిన గంటా శ్రీరాములు సేవలు మరువలేనివని వైవీయూ ఈసీ మెంబర్ కొండపల్లి సుబ్బారావు పేర్కొన్నారు. సోమవారం గంటా రాజశేఖర్ తండ్రి శ్రీరామలు జ్ఞాపకార్థం పట్టణంలోని పలువురు పాదచారులకు, ఆసరా కోల్పోయిన వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్ని దానాలలో కెల్లా అన్నదానం చాలా గొప్పదని, గంటా శ్రీరాములు జ్ఞాపకార్థం తోపాటు పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం చాలా గొప్ప విషయమన్నారు. ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని సమాజంలో అనేకమంది సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ కమిటి అధ్యక్షులు సత్తార్, షబ్బీర్‌బాషతో పాటు పలువురు పాల్గొన్నారు.

## పీఆర్‌టీయూ డైరీ, కేలండర్ ఆవిష్కరణ



**అట్లూరు, జనవరి20 ( ప్రభాతవార్త):**

డెమొక్రమిటిక్ పీఆర్‌టీయూ డైరీ మరియు కేవండర్‌ను సోమవారం అట్లూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. అశ్వర్థరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తూ అధ్యక్షునిగా శ్రీను ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సేవాదళ్ పేరుతో విద్యార్థులకు మరియు సమాజానికి ఎంతో అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తులో డెమొక్రటిక్ సేవలు ఉపాధ్యాయలోకానికి ఎంతో అవసరమని తెలిపారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి విధ్యాదర మాట్లాడతూ త్వరలో జరగబోయే ఉపాధ్యాయ బదిలీలు విద్యాసంవత్సరాలను పరిగణనలోకి తీసుకునేటట్లు డెమొక్రటిక్ పీఆర్‌టీయూ కృషిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రకళ, ఇందిర, వెంకటలక్షుమ్మ, శ్రీదేవి, అయ్యావారప్ప, గౌరిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## కడప-చెన్నై జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

**సిద్దవటం, జనవరి 20, ప్రభాతవార్త:**



కడప–చెన్నై జాతీయ రహదారి మాధవరం గ్రామం పార్వతీపురం శ్రీరాముని గుడి వద్ద సోమవారం రాత్రి 8.40 గంటలకు తిరుపతి నుంచి హైదరాబాద్ వెళ్తున్న కారు ఒక వ్యక్తిని ఢీకొనడంతో బలమైన గాయాలు తగిలాయి. పోలీసుల కథనం మేరకు కడప–చెన్నై జాతీయ రమదారిపై వెళ్తున్న కారు వెంకట సుబ్బరాయుడు(55) అనే వ్యక్తిని ఢీకొట్టడంతో బలమైన గాయాలు తగిలాయి. మెరుగైన వైద్య సేవలు కోసం స్థానిక హైవే పెట్రోలింగ్ పోలీసులు స్థానిక పోలీసు సిబ్బంది ఆ ప్రాంతానికి చేరుకొని 108 వాహనంలో గాయపడిన వ్యక్తిని కడప రిమ్స్‌కు తరలించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూశారు. కారును సిద్దవటం పీఎస్‌కు తరలించి విచారిస్తున్నామన్నారు.

### ఘనంగా అల్లాడుపల్లె

## వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు



**చాపాడు, జనవరి 20, ప్రభాతవార్త:**

శైవ క్షేత్రాలలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అల్లాడుపల్లె శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం నందు సోమవారం అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు అలంకరణలు, అభిషేకాలు నిర్వహించారు. కాలజ్ఞాన వేత్త శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి స్వయంగా శిల్పం చెక్కి ప్రతిష్ఠించిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అల్లాడుపల్లె వీరభద్ర స్వామి దేవస్థానం. ప్రతి సోమవారం స్వామివారి దర్శనం కోసం చుట్టు ప్రక్కల నుండే కాకుండ ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద ఎత్తున భక్తులు వస్తుంటారు. అలాగే ప్రతి సోమవారం కమిటీ ఆధ్వర్యంలో ఉదయం అల్పాహారంతో పాటు మధ్యాహ్నం, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తుంటారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు ఇంద్రప్రస్థ వెంచర్స్ మేనేజింగ్ డైరెక్టర్ పెరుగు వీరనారాయణ యాదవ్, బద్రిపల్లె టిడిపి నాయకులు గుత్తి వీరనారాయణ యాదవ్, వీర కిషోర్, వీరారెడ్డి, ఆలయ కార్య నిర్వహణ అధికారి మేకల మారుతి ప్రసాద్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ నిధులపై ఆర్డీకి ఫిర్యాదు

**మదనపల్లె, జనవరి 20 ప్రభాతవార్త :**

మున్సిపాలిటికి మంజూరైన 15ఫైనాన్స్ నిధులు ప్రభుత్వానికి వెనక్కి వెళ్ళడంపై మున్సిపల్ రీజనల్ డైరెక్టర్‌కు మాజీ కౌన్సిలర్ సహజీవన్‌బాబు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15వ ఫైనాన్స్ కింద మున్సిపాలిటికి మంజూరు అయిన రూ.7.80కోట్లు ప్రభుత్వానికి వెనక్కి వెళ్ళాయన్నారు. మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వల్ల మంజూరు అయిన నిధులు ప్రజా అవసరాలకు, అభివృద్ధి పనులకు వినియోగించుకోకపోవడం వల్లే వెనక్కి వెళ్ళాయన్నారు. ఆర్‌డితో పాటు మున్సిపల్ శాఖామంత్రి, ప్రభుత్వ చీఫ్ సెక్రటరీకి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

## బ్రహ్మంగారి హుండీ ఆదాయం 22 లక్షల 30వేలు



**బ్రహ్మంగారిమఠం, జనవరి 20 ప్రభాతవార్త**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దర్శనానికి వచ్చే భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను లెక్కింపు చేయగా 22 లక్షల 30 వేల రూపాయలు 3 గ్రాముల 200 మిల్లీగ్రాముల బంగారము, 90 గ్రాములు వెండి రెండు నెలలు హుండీల ద్వారా ఆదాయం వచ్చినట్లు మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ తెలిపారు.సోమవారం బ్రహ్మంగారిగుడి ప్రాంగణము నందు ప్రొద్దుటూరు, చెన్నూర్, కడప, దువ్వూరు సేవ సమితి సభ్యులు మరియు భక్తుల చేత లెక్కించారు.కడప దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ జనార్ధన్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి, మఠం సిబ్బంది బ్యాంకు సిబ్బంది, పలువురు పాల్గొన్నారు.

## శ్రీ కనుమ పోలేరమ్మకు గ్రామోత్సవ రథం బహుకరణ

**బ్రహ్మంగారిమఠం జనవరి 20 ప్రభాతవార్త**



జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయానికి ఒక కిలోమీటరు దూరంలో ఉన్న శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారికి బళ్లారి వాస్తవ్యులు కీర్తిశేషులు భీమినేని చిన్న ఈశ్వరయ్య భీమనేని లక్ష్మీదేవి వీరి కుమారుడు భీమినేని కాశీనాయుడు, లక్ష్మి గ్రామ ఉత్సవ రథమును బహుకరించారు. సందర్భంగా సోమవారం శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద రథముకు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ మేనేజర్ ఈశ్వరయ్య చారి పూజలు నిర్వహించారు. వారి కుటుంబానికి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆశీస్సులు శ్రీ కనుమ పోలేరమ్మ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఈ కార్యక్రమంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానం అర్చకులు వీరబ్రహ్మం స్వామి, పవన్ స్వామి, ఇటుకల పవన్ కుమార్ గౌడ్ ఉన్నారు.

## కుష్టు వ్యాధి నివారణ లక్ష్యం

**తొండూరు, జనవరి 20, ప్రభాతవార్త :**

తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఆరిపుల్లా ఆధ్వర్యంలో లేప్రసి కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ గురించి సిబ్బంది, ప్రజలతో కలిసి అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఈ నెల 20 వ తేది నుండి ఫిబ్రవరి 02 వ తేది వరకు ఆరోగ్య సిబ్బంది ఇంటింటి దర్శనాల ద్వారా అన్ని వయసుల వారికి శరీరం పైన ఉన్న స్పర్శ లేని మచ్చలను గుర్తించి కుష్టు వ్యాధి అనుమానితులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనకు పంపించి డాక్టర్ ద్వారా పరీక్షలు చేయిస్తారు. కుష్టు వ్యాధి కేసులను త్వరగా గుర్తించి,వెంటనే చికిత్స అందచేయడం తద్వారా అంగవైకల్యం నుండి రక్షించడం కుష్టు వ్యాధి లేని సమాజం లక్ష్యంగా పనిచేయడమే ముఖ్య ఉద్దేశ్యం. కావున ప్రజలందరూ మీ ఇంటి వద్దకు ఆరోగ్య సిబ్బంది వచ్చినపుడు సహకరించాలని తెలియచేసారు. ఈ ర్యాలీ యందు డాక్టర్ రేష్మా, కమ్యూనిటీ ఆరోగ్య అధికారిని విజయ,హెల్త్ ఎడ్యుకే టర్ మల్లయ్య,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీ వీరభద్ర స్వామికి ఇన్వర్టర్ ఇతరణ.

**చిట్వేలి, జనవరి 20, ప్రభాతవార్త:**

పాత చిట్వేలిలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయానికి ఓ భక్తుడు సోమవారం ఇన్వర్టర్ ను వితరణగా ఇచ్చారు. తిరుపతి కి చెందిన మంప్రాల రుద్రయ్య నాయుడు వారి కుటుంబ సభ్యులు ఆలయానికి 25000 విలువచేసే ఇన్వర్టర్ కరెంటు ప్రత్యామ్నాయ యంత్రాన్ని సహాయంగా అందించారని ఆలయ పెద్దలు తెలిపారు. అర్చకులు దాత పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థప్రసాదాలను అందించారు.

